## క్లుప్తంగా

### అంగన్‌వాడీ భవనానికి భూమిపూజ

నందిగాం: మండలంలోని హరిదాసుపురంలో అంగన్‌వాడీ భవన నిర్మాణానికి సర్పంచ్ కణితి ధనలక్ష్మి శనివారం భూమిపూజ చేశారు. నాడు–నేడు కార్యక్రమంలో భాగంగా సుమారు రూ.12 లక్షలతో భవన నిర్మాణాన్ని చేపట్టనున్నారు. కార్యక్రమంలో కణితి నారాయణమూర్తి, కణితి రామచంద్రుడు, ఏఈ బెనర్జీ, అంగన్‌వాడీ కార్యకర్తలు మమత, చిట్టెమ్మ, పంచాయతీ కార్యదర్శి ధనుంజయ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

టెక్కలి: మండలంలోని పిట్టలసరియా గ్రామానికి చెందిన సార మల్లేశ్వరరావు ఇటీవల ప్రమాదానికి గురయ్యాడు. దీంతో అతను ఇంటికే పరిమితం కావడంతో అభయం యువజన సేవా సంఘం సభ్యులు ఆదుకున్నారు. ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయాన్ని శనివారం అందజేశారు. కార్యక్రమంలో డి.శ్రీనివాస్, పి.రమేష్, ఎస్.సింహాచలం, ఎస్.సంజీవరావు, బి.హరి, డి.శ్రీనివాసరావు, ఎం.లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### 2న జిల్లుండలో గడప గడపకూ మన ప్రభుత్వం

మందస: మండలంలోని జిల్లుండ గ్రామంలో ఫిబ్రవరి 2వ తేదీన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీపీ డొక్కరి దానయ్య, ఎంపీడీవో వాయలపల్లి తిరుమలరావులు తెలియజేశారు. జిల్లుండలో సర్పంచ్ చింతాడ శ్రీకావ్య ఆధ్వర్యంలో సన్నాహక సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈనెల 30వ తేదీన జరగాల్సిన కార్యక్రమం అనివార్య కారణాలతో 2వ తేదీకి వాయిదా పడిందన్నారు. అధికారులు, ప్రజలు గమనించాలని కోరారు. సమావేశంలో వైస్ ఎంపీపీ సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, ఏపీవో బి.వి.హరికృష్ణ, ఏపీఎం జి.ప్రసాదరావు, సచివాలయం కన్వీనర్ డొక్కరి పాపారావు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 15 వరకు ధాన్యం కొనుగోలు

ఇచ్ఛాపురం రూరల్: మండలంలో ఫిబ్రవరి 15వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని వ్యవసాయాధికారి పిరియా శ్రీదేవి తెలియజేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బోర పుష్ప అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా వివిధ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఏవో శ్రీదేవి మాట్లాడుతూ అదనంగా మరో 1,200 మెట్రిక్ టన్నుల వరకు ధాన్యం కొనుగోలు చేసేందుకు కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. వైస్ ఎంపీపీ దున్న గురుమూర్తి మాట్లాడుతూ కిడ్నీ ప్రభావిత మత్స్యకార తీర ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరారు. కేశుపురం గ్రోయిన్ ఎప్పుడు నిర్మిస్తారని ఎంపీటీసీ ఎం.చక్రవర్తిరెడ్డి ప్రశ్నించగా.. ఇరిగేషన్ ఏఈ పాణిగ్రహి స్పందిస్తూ ఫిబ్రవరి నెలాఖరున పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎంపీడీవో కె.రామరావు, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### సద్వినియోగం చేసుకోవాలి

కవిటి: ప్రభుత్వం తీసుకొచ్చిన వైఎస్సార్ సంచార పశువైద్య ఆరోగ్య సేవ పథకాన్ని పాడి రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, పిరియా సాయిరాజ్‌లు సూచించారు. బల్లిపుట్టుగలో కవిటి మండలానికి నూతనంగా మంజూరైన సంచార పశువైద్య వాహనాన్ని ప్రారంభించారు.

### పోటీతత్వం అలవర్చుకోవాలి

కంచిలి: విద్యార్థులు పోటీతత్వం అలవర్చుకోవాలని పలాస ఆర్డీవో తమరాల సీతారామమూర్తి సూచించారు. మకరాంపురం గ్రామంలో స్థానిక విశ్వశాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్విజ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీల్లో మొదటి స్థానంలో పెద్దకొజ్జిరియా, ద్వితీయ స్థానంలో కొరికానపుట్టుగ, తృతీయ స్థానంలో మకరాంపురంలు నిలిచాయి.

### అంబులెన్స్‌లో ప్రసవం



మగబిడ్డను చూపిస్తున్న ఆశ కార్యకర్త

మందస: మండలంలోని సిరిపురం పంచాయతీ కృష్ణాపురం గ్రామానికి చెందిన ప్రతిమా గౌడ అనే మహిళకు శనివారం ఇంటి వద్ద పురిటినొప్పులు వచ్చాయి. దీంతో ఆమె కుటుంబీకులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. దీంతో 108 వాహనంతో సిబ్బంది అల్లాడ మోహనరావు, వాయలపల్లి మురళీమోహన్‌లు కృష్ణాపురం గ్రామానికి వచ్చారు. అనంతరం అప్పటికే సేవలందిస్తున్న ఆశ వర్కర్ బి.జ్యోతితో పాటు ప్రతిమాగౌడను సిరిపురం ఆరోగ్య కేంద్రానికి తరలిస్తుండగా.. మార్గమధ్యలో పురిటినొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో సిబ్బంది చొరవ తీసుకుని అంబులెన్స్‌లో ప్రసవం చేశారు. మగబిడ్డకు జన్మనిచ్చిన ప్రతిమాగౌడతో పాటు బాబు కూడా క్షేమంగా ఉండడంతో ఆమె కుటుంబీకులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆస్పత్రిలో తల్లీబిడ్డలను చేర్పించారు.



సోంపేట/కంచిలి: బారువ తీరంలో రథసప్తమి సందడి



వజ్రపుకొత్తూరు రూరల్: నువ్వలరేవు తీరంలో సైకత శివ లింగానికి పూజలు చేస్తున్న భక్తులు



వజ్రపుకొత్తూరు: భక్తులతో కిటకిటలాడుతున్న కంబాలరాయుడుపేట తీరం



కాశీబుగ్గ: పలాస సత్యసాయి మందిరం వద్ద సౌర్యయాగం నిర్వహిస్తున్న దృశ్యం

# తం సూర్యం ప్రణమామ్యహం

రథ సప్తమిని పురస్కరించుకొని ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణ స్వామివారికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి క్షీరాభిషేకాలు నిర్వహించి అనంతరం పూజలు ప్రారంభించారు. భక్తులు సముద్ర తీరంలో సూర్య నమస్కారాలు చేశారు. ఇసుక తిన్నెలను శివ లింగాలుగా ఏర్పాటు చేశారు. అనంతరం తలపై చిక్కుడు, జిల్లేడు, రేగు ఆకులను ధరించి స్నానమాచరించారు.

– సాక్షి నెట్‌వర్క్



ఇచ్ఛాపురం: శివానందగిరిపై శ్రీరామ స్వామివారిని తాకిన కిరణాలు



ఇచ్ఛాపురం రూరల్: సముద్ర తీరంలో నైవేద్యం వండుతున్న మహిళలు



ఇచ్ఛాపురం: సూర్య భగవానుడికి పూజలు చేస్తున్న మహిళలు



టెక్కలి: స్వామివారికి క్షీరాభిషేకం చేస్తున్న అర్చకులు



ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు సాగర తీరంలో సూర్యదేవునికి నమస్కరిస్తున్న భక్తులు



కవిటి: పుక్కళ్లపాలెం తీరంలో స్నానమాచరిస్తున్న భక్తులు



వజ్రపుకొత్తూరు రూరల్: ఉచిత ప్రసాదాలు అందిస్తున్న సాయిబాబా మందిర కమిటీ సభ్యులు



ఇచ్ఛాపురం రూరల్: తేజోవంతునికి దీపారాధన చేస్తున్న భక్తులు



టెక్కలి: భక్తులకు ఉచిత ప్రసాదాలు అందజేస్తున్న గుడ్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు



సంతబొమ్మాళి: సముద్రంలో స్నానాలు చేస్తున్న భక్తులు



టెక్కలి: సూర్యనారాయణస్వామి దర్శనానికి బారులుతీరిన భక్తులు

# రాష్ట్రంలో సంక్షేమ పాలన



మాట్లాడుతున్న మంత్రి సీదిరి అప్పలరాజు

- మంత్రి సీదిరి అప్పలరాజు
- భైపల్లిలో గడప గడపకూ మన ప్రభుత్వం

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ సాగుతోందని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. మండలంలోని భైపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని సర్పంచ్ డొంక ఉష అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీవ్యాధితో సతమతమవుతున్న ఉద్దానంలో రీసెర్చ్ సెంటర్‌తో పాటు 200 పడకల ఆస్పత్రితో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఆస్పత్రిని ఫిబ్రవరిలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో నియోజకవర్గం అభివృద్ధి బాటలో పయనిస్తోందన్నారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి విశేషంగా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు జగనన్న శాశ్వత భూహక్కు పథకం పట్టాలను అందించారు.

**వైఎస్సార్‌సీపీలో చేరికలు**

మంత్రి సీదిరి అప్పలరాజు సమక్షంలో టీడీపీకి చెందిన 25 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో పి.శశిభూషణ్, టి.గణపతి, తెప్పల కృష్ణమూర్తి, దున్న కుబేరు, వందన, రాజేశ్వరి, బి.సుగుణ, తామాడ రమేష్, వరలక్ష్మి తదితరులు ఉన్నారు. అనంతరం గడప గడపకూ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలిన శ్రీనువాసరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు దువ్వాడ మధుకేశ్వరరావు, మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, మండల అధ్యక్షుడు పి.గురయ్యానాయుడు, ఎంపీటీసీ మద్దు పరమేశ్వరి, విప్ మరడ భాస్కరరావు, వైస్ ఎంపీపీ వంక రాజు, మండల ప్రధాన కార్యదర్శి తమ్మినాన శాంతారావు, ఉప సర్పంచ్ అమర ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్
- లఖందిడ్డిలో గడప గడపకూ మన ప్రభుత్వం

కోటబొమ్మాళి: గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని లఖందిడ్డి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి గత మూడున్నరేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్, వైస్ ఎంపీపీ దుక్క రోజారాణి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి జి.నాగభూషణరావు, మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ రంజాన్‌రాజు, సర్పంచ్‌లు బమ్మిడి గణపతి, నూక సత్యరాజ్, కాళ్ల సంజీవరావు, సుంకరి జనార్దన, ఎస్వీ వెంకటరమణ, నేతింటి అప్పలస్వామి, గొద్దు చిరంజీవి, బలగ సూర్యారావు, శిమ్మ అప్పన్న, చింతు శ్రీరాములు, మెజ్జాడ శ్రీనివాస్ అల్లు కల్యాణి, గొండు చాందిని, ఎంపీటీసీ చుక్క లోకనాథం పాల్గొన్నారు.

### రుణాలను రెన్యువల్ చేసుకోవాలి


కోటబొమ్మాళి: స్థానిక ప్రాథమిక సహకార పరపతి సంఘం ద్వారా తీసుకున్న రుణాలను రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షుడు బాడాన మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని 38 పంచాయతీల్లో ఇప్పటివరకూ రైతులకు రూ.10 కోట్ల రుణాలను అందించినట్లు వెల్లడించారు. తీసుకున్న వ్యవసాయ రుణాలకు కేవలం 4 శాతం వడ్డీ చెల్లించి, ఫిబ్రవరి 28లోగా రెన్యువల్ చేయించుకోవాలన్నారు. గడువు తర్వాత 13 శాతం వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

### విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

టెక్కలి: స్థానిక గోపినాథపురానికి చెందిన రాష్ట్రపతి అవార్డు గ్రహీత దివంగత హనుమంతు వీరన్న మాస్టార్ వర్ధంతి కార్యక్రమాలు శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా స్థానిక పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీరన్న చారిటబుల్ ట్రస్టు నిర్వాహకుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- మాకన్నపురంలో గడప గడపకూ మన ప్రభుత్వం



ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్ తదితరులు

సోంపేట: ప్రజా సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు అన్నారు. మండలంలోని మాకన్నపురం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకుంటూ.. పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్కల లోకేశ్వరరెడ్డి, మత్స్యకార కార్పొరేషన్ డైరెక్టర్ మద్దు రాజారావు, పీఏసీఎస్ అధ్యక్షుడు రౌతు విశ్వనాథం, కో–ఆప్షన్ సభ్యుడు బినోద్‌కుమార్ పండా, మోహనరావు, బట్ట మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తిలక్ జన్మదిన వేడుకలు



నందిగాం: పేరాడ తిలక్‌ను గజమాలతో సత్కరిస్తున్న నాయకులు

నందిగాం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకలు ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, తిలక్ యువసేన ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరై తిలక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రక్తదాన శిబిరం, ఉచిత వైద్య శిబిరంతో పాటు అభిమానులకు భోజనాలు ఏర్పాటు చేశారు. అంతకుముందు తిలక్ యువసేన సభ్యులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను అభిమానుల సమక్షంలో తిలక్ కట్ చేశారు. కార్యక్రమంలో కురమాన బాలకృష్ణారావు, సువ్వారి వసంత్‌కుమార్, రేగల లక్ష్మీకాంతం, రోణంకి మల్లయ్య, మేరుగ అప్పారావు, పాల వసంతరెడ్డి, కోత సతీష్, అంబోడి విష్ణు, తమిరె ఫాల్గుణరావు, తమిరె రాజు, చిన్ని జోగారావు, మడపాల సంజీవరావు, మాదిన గోపాలకృష్ణ, సర్లాన బైరాగి, జడ్యాడ జయరాం, మడపాల తిరుపతిరావు, కవిటి వీరన్న, తమ్మన్నగారి కిరణ్, టంకాలగుప్త, సత్తారు సత్యం, బొమ్మాళి గున్నయ్య, గొండేల సుజాత, అద్దాల చంటి, వారణాసి గోవిందరావు, అన్నెపు రామారావు, హేమసుందరరాజు, దుబ్బ వెంకటరావు, సింగుపురం వినోద్, పేరాడ వెంకటరావు, బర్ల కార్తీక్, బమ్మిడి తులసీరావు, బోరుభద్ర సోమేశ్వరరావు, సురాడ జోగారావు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రోణంకి ఉమ, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరమణారావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.హేమసుందరరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నెపు రామారావు, గురువెల్లి సూర్యప్రకాష్, ఎస్.వినోద్, నేతింటి సింహాచలం తదితరులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సంక్షిప్తంగా..

**చిరుధాన్యాలతో అధిక లాభాలు**

మందస: చిరుధాన్యాల పంటలతో రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ కె.కృష్ణారావు, జెడ్పీటీసీ సవర చంద్రమ్మ, ఏడీ సీహెచ్ వెంకటరావు అన్నారు. కొండలోగాంలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం–2023 కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సవర రోజా, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరక్టర్ లింగాల వెంకటమధు, అగ్రికల్చర్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ సనపల కామేశ్వరరావు పాల్గొన్నారు.

**క్రీడలతో మానసికోల్లాసం**

ఇచ్ఛాపురం రూరల్: క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి అన్నారు. మండలంలోని ఈదుపురంలో సర్పంచ్ నర్తు వరప్రసాద యాదవ్‌తో కలసి ఉత్కళాంధ్ర క్రికెట్ పోటీలు శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మురా బెహరా, ఫిషర్‌మెన్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు మోహన్ బెహరా పాల్గొన్నారు.

**అభివృద్ధి బాటలో గ్రామాలు**

వజ్రపుకొత్తూరు రూరల్: వైఎస్సార్‌సీపీ హయాంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్ అన్నారు. మండలంలోని తాడివాడలో కమ్యూనిటీ హాల్ స్లాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

**గరుడఖండిలో ఆరోగ్య శిబిరం**

కాశీబుగ్గ: పలాస మండలం గరుడఖండి పంచాయతీలో సర్పంచ్ బొత్స రాజేశ్వరి ఆధ్వర్యంలో జెమ్స్ ఆస్పత్రి వైద్య సిబ్బందితో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ప్రశాంత్‌కుమార్, డాక్టర్ నమ్రత తదితరులు పాల్గొన్నారు.

**విజయవంతం చేయండి**

కాశీబుగ్గ: పాట్నాలో ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ వరకు జరగనున్న సీపీఐ ఎంఎల్ 11వ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా లీడింగ్ కమిటీ సభ్యుడు మద్దిల రామారావు, జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావులు కోరారు. ఈ మేరకు పలాస మండలం బొడ్డపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఈశ్వరీ, అప్పయ్య, పాపయ్య పాల్గొన్నారు.

**రోడ్డు పనులకు శంకుస్థాపన**

ఇచ్ఛాపురం: మున్సిపాలిటీ పరిధిలోని 12, 14 వార్డులకు సంబంధించి సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి శంకుస్థాపన చేశారు. కమిషనర్ ఎస్.రమేష్, వార్డు కౌన్సిలర్లు తేజేశ్వరరావు, పార్టీ నేతలు పిలక సంతోష్, బుడ్డెపు త్రినాథ్, నీలాపు డిల్లీ పాల్గొన్నారు.

**భక్తిశ్రద్ధలతో పూజలు**

కంచిలి: మండలంలోని పెద్దకొజ్జిరియా గ్రామంలో నూతనంగా శనివారం ప్రతిష్ఠించిన నీలమణి దుర్గ అమ్మవారిని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్‌లు దర్శించుకున్నారు. వీరితోపాటు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ పొందల ఢిల్లీరావు, చిన్నకొజ్జిరియా సర్పంచ్ గొనప సీతారాం తదితరులు పాల్గొన్నారు.

**కంప్యూటర్ వితరణ**

సోంపేట: మండలంలోని జింకిభద్ర గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలకు అదే పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న పీవీ పార్వతి, సీహెచ్ జగన్ దంపతులు కంప్యూటర్, మిని హోమ్ థియేటర్‌ను వితరణగా అందజేశారు.

**గ్రామాభివృద్ధికి పెద్దపీట**

ఇచ్ఛాపురం రూరల్: గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని సర్పంచ్ పాతిర్ల రాజశేఖరరెడ్డి అన్నారు. మండలంలోని తేలుకుంచి గ్రామంలో 15వ ఆర్థిక సంఘ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.